అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం మంచి పరిణామం

జైలు సెక్యూరిటీ కమిటీ సమావేశంలో సీపీ సునీల్‌దత్

జైలు ఆవరణ, పరిసరాలను పరిశీలిస్తున్న సీపీ సునీల్‌దత్

ఖమ్మం రూరల్, జనవరి 23 : జైలుశిక్ష అనుభవిస్తున్న నిరక్షరాస్యులైన ఖైదీలకు విద్యాబుద్ధులు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం మంచి పరిణామమని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. రామన్నపేటలోని జిల్లా జైలులో సెక్యూరిటీ రివ్యూ కమిటీ సమావేశం గురువారం జరిగింది. సమావేశానికి కన్వీనర్‌గా సీపీ సునీల్‌దత్, జైలు పర్యవేక్షణాధికారి ఏ.శ్రీధర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏఆర్) సుశీల్‌కుమార్ సింగ్, సబ్ జైళ్ల అధికారి జీ వెంకటేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ అధికారులతో కలిసి జైలులోని వివిధ బ్లాక్‌లను కలియతిరుగుతూ పరిశీలించారు. ఖైదీలకు సంతకంతోపాటు అక్షరమాల నేర్పించడం పట్ల సీపీ అధికారులను ప్రశంసించారు. కారాగారంలో పచ్చదనం–పరిశుభ్రత చాలా బాగున్నదని, ఇదే తరహాలో కొనసాగించాలని సూచించినట్లు జైలు సూపరింటెండెంట్ ఎం.శ్రీధర్ తెలిపారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ పకడ్బందీగా జరగాలి

ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

పెనుబల్లి, జనవరి 23: ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పకడ్బందీగా జరగాలని అదనపు కలెక్టర్ శ్రీజ అధికారులకు సూచించారు. పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆన్‌లైన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లో వ్యవసేతర భూములకు రైతుబంధు వర్తించకూడదని, ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటించాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంటా ప్రతాప్, ఎంపీడీవో అన్నపూర్ణ ఉన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు: శ్రీజ

వేంసూరు: కల్లూరుగూడెం గ్రామసభలో అధికారులతో మాట్లాడుతున్న ప్రజలు

వేంసూరు, జనవరి 23: అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని అడిషనల్ కలెక్టర్ శ్రీజ పేర్కొన్నారు. గురువారం మండలంలోని చిన్నమల్లెల పంచాయతీలో జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలను లబ్ధిదారులకు వివరించారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు విడతల వారీగా అందుతాయన్నారు. జాబితాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

'బ్లూమింగ్ మైండ్స్'లో రోడ్డు భద్రతపై అవగాహన

మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీటీవో వెంకటరమణ

రఘునాథపాలెం, జనవరి 23 : బల్లేపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్‌లో రోడ్డు భద్రతపై విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జి డీటీవో వాకదాని వెంకటరమణ హాజరై మాట్లాడారు. ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పక పాటించాలని, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి వాహనాలను నడపాలని సూచించారు. ట్రాఫిక్ సీఐ సాంబయ్య మాట్లాడుతూ సీటు బెల్ట్, హెల్మెట్ లేకుండా జరిగిన అనేక ప్రమాదాల్లో వాహనదారులు అనేక మంది చనిపోయినట్లు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ పీ అశోక్‌రెడ్డి, ఏఎంవీఐలు స్వర్ణలత, గోపీకృష్ణ, సుమలత, కానిస్టేబుళ్లు రమేశ్, సరిత, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులతో పాఠశాల అధ్యాపకులు

ఖమ్మం అర్బన్, జనవరి 23 : నగరంలోని శ్రీచైతన్య ఒలింపియాడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్(క్యాట్)లో ప్రతిభ కనబరిచినట్లు డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు 38 మంది నగదు పురస్కారంతోపాటు ప్రత్యేక బహుమతులు పొందినట్లు పేర్కొన్నారు. కాగా.. విద్యార్థులను చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డీజీఎం చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ శర్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

సిరిపురం హైస్కూల్‌ను సందర్శించిన డీపీవో

మధిర, జనవరి 23: మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలను జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత గురువారం సందర్శించారు. విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి కష్టపడి చదువుకొని రానున్న పదోతరగతి పరీక్షల్లో మంచి జీపీఏ సాధించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం మురళీమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

టెన్త్ విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

మధిర, జనవరి 23: ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మోటివేషన్ తరగతులను గురువారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీవీ.రాణాప్రతాప్ నిర్వహించారు. పరీక్షల పట్ల భయం తొలగించుకొని జీవితంపై స్పష్టమైన అవగాహనతో ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం తోట నర్సింహారావు, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరచారి, ఆదాం, బూసా కోటేశ్వరరావు, పైడిపల్లి కిశోర్, సముద్రాల శైలజ, సర్వదేవరభట్ల సంధ్యలక్ష్మి, జ్యోతిర్మయి, శీలం శ్రీదేవి, రామచంద్రరావు, కృష్ణమూర్తి, బీవీవీఎన్ఎం.శర్మ, సామేలు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మూడోరోజూ అదేతంతూ..

నిలదీతలు.. నిరసనలు.. నిర్బంధాలు..

ఖమ్మం: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధు, ముదిగొండ: కమలాపురంలో.., కారేపల్లి: ఉసిరికాయలపల్లిలో నిరసన తెలుపుతున్న ప్రజలు, తిరుమలాయపాలెం: లక్ష్మీదేవిపల్లిలో పంచాయతీ కార్యదర్శిని నిర్బంధించిన ప్రజలు

బోనకల్లు, జనవరి 23: మండలంలోని బోనకల్లు, చిరునోముల, చొప్పకట్లపాలెం, రావినూతల గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో అధికారులను మహిళలు నిలదీశారు. తమకు అర్హత ఉన్నా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు మేము అర్హులు కాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మండలంలోని మందపల్లి సుజాత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కల్పించలేదని కన్నీరుమున్నీరుగా విలపించింది. కార్యక్రమంలో స్పెషలాఫీసర్, జిల్లా కార్మికశాఖ అధికారి కటారి విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో కోటేశ్వరశాస్త్రి, ఏవో పసులూరి వినయ్‌కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్ మండలంలో..

ఖమ్మం రూరల్, జనవరి 23: మండలంలో మంగళగూడెం, పల్లెగూడెం, తెల్దారుపల్లి, తల్లంపాడు, గూడూరుపాడు, గుర్రాలపాడు, ముత్తగూడెం గ్రామాల్లో మూడోరోజు గురువారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. తెల్దారుపల్లిలో సీడీపీవో కమలప్రియ ఆత్మీయ భరోసా లిస్టు చదివిన తర్వాత గ్రామస్తులు వేదిక వద్దకు చొచ్చుకొని వచ్చారు. అర్హత లేని వారిని ప్రకటించి, అర్హత ఉన్నవారిని వదిలేశారని మండిపడ్డారు. తల్లంపాడులో ఇదే పరిస్థితి నెలకొంది.

కూసుమంచి మండలంలో..

కూసుమంచి, జనవరి 23: మండలంలోని గంగబండతండా, రాజుపేట, కిష్టాపురం, జక్కేపల్లి, కేశ్వాపురం, ధర్మాతతండా, జుర్రుల్‌రావుపేట కోయ్యాతండాల్లో గురువారం జరిగిన గ్రామసభలు గందరగోళానికి దారితీశాయి. గ్రామసభలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ కరుణశ్రీ, ఏవో వాణి, హెచ్‌వో అపర్ణ, ఎంపీఈవో రామచందర్‌రావు, డీఈ రత్నకుమారి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కారేపల్లి మండలంలో...

కారేపల్లి,జనవరి 23: మూడు రోజులుగా మండలంలో చేపడుతున్న గ్రామసభలు గురువారంతో మగిశాయి. మండలంలోని విశ్వనాథపల్లి, సింగరేణి, ఉసిరికాయలపల్లి, భాగ్యనగర్ తండా, మాదారం, చీమలపాడు, పాటిమీద గుంపు గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.తమకు అర్హత ఉన్నప్పటికీ ఎంపిక చేయలేదని అధికారులను నిలదీశారు. విశ్వనాథపల్లిలో పోలీసులు ప్రజలను లోనికి రానియకుండా వెనక్కు పంపించారు. ఉసిరికాయలపల్లిలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామస్తులు ప్రధాన గేటుకు తాళం వేసి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు సమాధానాలు చెప్పలేక గ్రామసభలను అసంపూర్తిగా ముగించారు.

ముదిగొండ మండలంలో..

ముదిగొండ, జనవరి 23: మండలంలోని అమ్మపేట, బాణాపురం, ముదిగొండ, కమలాపురం, యడవల్లి, యడవల్లి లక్ష్మీపురం, వల్లాపురం గ్రామాల్లో గురువారం జరిగిన గ్రామసభల్లో లబ్ధిదారుల పేర్లు ప్రకటించగానే పేర్లు రాని లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. బాణాపురంలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులకు రేషన్ కార్డు, 15ఎకరాలు ఉన్న వారి ఇంట్లో భార్య, భర్తకు ఇల్లు రావడంతో అధికారులను నిలదీశారు.

తిరుమలాయపాలెం మండలంలో..

తిరుమలాయపాలెం, జనవరి 23: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం జరిగిన గ్రామసభలు నిరసనలు, వాగ్వాదాల మధ్య ముగిశాయి. దమ్మాయిగూడెంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఏడుగురు లబ్ధిదారులుగా ఎంపిక కావడంపై బీఆర్ఎస్, సీపీఐ(ఎంఎల్ మాస్‌లైన్) నాయకులు కార్యకర్తలు, ప్రజలు అధికారులను నిలదీశారు. లక్ష్మీదేవిపల్లిలో జరిగిన సభలో జాబితాల్లో తమ పేర్లు ఎందుకు లేవని పంచాయతీ కార్యదర్శి ప్రణతిని నిర్బంధించారు.

పెనుబల్లి మండలంలో..

పెనుబల్లి, జనవరి 23: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామసభ ఆఖరి రోజు గురువారం తోపులాటలు, వాగ్వాదాల నడుమ నడిసింది. వీఎం. బంజర, ఏరుగట్ల గ్రామాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాగ్వాదాలు, తోపులాటలు, ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో పోలీసులు జోక్యం చేసుకొని చెదరగొట్టారు.

వైరా మండలంలో..

వైరాటౌన్, జనవరి 23: వైరా మున్సిపాలిటీ పరిధిలోని దుద్దెపూడి గ్రామంలో గురువారం జరిగిన గ్రామసభలో అధికారులు చదివిన జాబితాలో తమ పేర్లు లేవని సభావేదిక ముందు లబ్ధిదారులు నిరసన చేపట్టారు. అధికారులు కాంగ్రెస్ నాయకులో కలిసి వారికి అనుకూలమైన వారి పేర్లను అర్హులుగా గుర్తించారని అధికారులను నిలదీశారు.

కొణిజర్ల మండలంలో..

కొణిజర్ల, జనవరి 23: మండలంలోని పెద్దగోపతి, గుబ్బగుర్తి, లింగగూడెం, సింగరాయపాలెం, తుమ్మలపల్లి, ఉప్పలచెలక, కొణిజర్ల, సాలెబంజర, తనికెళ్ల, కొత్తకాచారం గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. ఆయా గ్రామాల్లో అర్హులైన వారి పేర్లు నమోదు కాలేదని లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

సత్తుపల్లి మండలంలో..

సత్తుపల్లిటౌన్, జనవరి 23: మండలంలోని యాతాలకుంట, రామగోవిందాపురం, తాళ్లమడ, కిష్టాపురం, రేజర్ల గ్రామాలతో పాటు, సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్, ద్వారకాపురికాలనీ, వెంగళరావునగర్, గాంధీనగర్, జవహర్‌నగర్‌లో ప్రజాపాలన గ్రామ, వార్డుసభలు నిర్వహించారు. అధికారులు ప్రకటించిన జాబితాలో పేర్లు రాని లబ్ధిదారులు తిరిగి అధికారులకు దరఖాస్తులు అందించారు. మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబు, వైస్‌చైర్మన్ తోట సుజలరాణి, మేనేజర్ మైసా శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఆనంద్, ఎంపీడీవో ఆర్‌సీ.హెచ్.నాగేశ్వరరావు, మండల పంచాయతీ అధికారి టీ.కృష్ణ, ఎంఈవో నక్కా రాజేశ్వరరావు, ఆర్‌అండ్‌బీ ఏఈఈ బీ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్: తెల్దారుపల్లిలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు, కూసుమంచి: గంగబండ తండాలో..తిరుమలాయపాలెం: దమ్మాయిగూడెంలో, కారేపల్లి: బయటకు పంపుతున్న పోలీసులు, కొణిజర్ల: తనికెళ్లలో సీపీఐ నాయకులు

బోనకల్లు: అధికారులను నిలదీస్తున్న మహిళలు, పెనుబల్లి: ఏరుగట్లలో ఇరువర్గాలను సర్దిచెబుతున్న పోలీసులు, సత్తుపల్లి టౌన్: అధికారులకు దరఖాస్తులు అందిస్తున్న లబ్ధిదారులు, బోనకల్లు: కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం

'సీఎస్‌సీ'ని సద్వినియోగం చేసుకోవాలి

రఘునాథపాలెం, జనవరి 23: కామన్ సర్వీసెస్ సెంటర్(సీఎస్‌సీ) ద్వారా అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీఎస్‌సీ సెంటర్ నిర్వాహకుడు తమ్మిశెట్టి నరసింహారావు సూచించారు. రఘునాథపాలెంలో సీఎస్‌సీ సేవలపై గురువారం అవగాహన కల్పించారు. సీఎస్‌సీ ద్వారా బ్యాంకింగ్, ఆధార్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పెద్దలు రాంకోటి, నాగరాజు, బావ్‌సింగ్, సతీశ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

ఎర్రుపాలెం, జనవరి 23: బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం గురువారం ఉదయం 10:00 గంటలకు ఎర్రుపాలెం బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహిస్తామని మండల ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరవుతున్నారని పేర్కొన్నారు.

విద్యార్థి అదృశ్యం

మధిర, జనవరి 23: మండలంలోని కృష్ణాపురం గ్రామంలో గల మహాత్మాజ్యోతిరావుపూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థి కనిపించడం లేదని కళాశాల యాజమాన్యం బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బోకనల్లు మండలం రాపల్లె గ్రామానికి చెందిన చల్లా మహేశ్వరరావు ఎంపీసీ ఫస్టియర్ చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులకు వెళ్లి తిరిగి 22వ తేదీన కళాశాలకు వచ్చాడు. అదేరోజు సాయంత్రం నుంచి ఆ విద్యార్థి కనిపించడం లేదని కళాశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మీభార్గవి తెలిపారు.

రసాయ ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

ముదిగొండ, జనవరి 23: సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. గురువారం ముదిగొండలోని ఎరువుల షాపులను సందర్శించి, వ్యవసాయ భూములను పరిశీలించారు. పంటల్లో విచక్షణ రహితంగా రసాయ ఎరువులు, పురుగు మందులు వాడొద్దన్నారు. రసాయ ఎరువులు స్థానంలో ప్రత్యామ్నాయ ఎరువులు వాడాలని సూచించారు. ఏవో వేణు, ఏఈవో మౌనిక పాల్గొన్నారు.

ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలి?

గ్రామసభల్లో అధికారులను నిలదీసిన జనం

జాబితాలో పేర్లు రాకపోవడంపై వీవీపాలెంలో ఏఎంసీ చైర్మన్‌ను ప్రశ్నిస్తున్న మహిళలు

రఘునాథపాలెం, జనవరి 23: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది దాటినా పథకాల పేరుతో ఇంకా దరఖాస్తులు స్వీకరిస్తూనే ఉన్నారని మండల రఘునాథపాలెం మండల ప్రజలు ప్రశ్నించారు. కానీ వాటిని ఇంకా అమలు చేయకుండా పాలకులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మరి ఎన్నిమార్లు దరఖాస్తు చేసుకోవాలని ప్రశ్నించారు. రఘునాథపాలెం మండలంలో గురువారం జరిగిన మూడో రోజు గ్రామసభల్లోనూ అర్హుల పేర్లు జాబితాల్లో పెద్దగా కన్పించలేదు. దీంతో నిరుపేదలందరూ అధికారులను నిలదీశారు. వీ వెంకటాయపాలెం గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి అర్హుల జాబితా చదివే క్రమంలో రేషన్ కార్డుల జాబితాలో ఉద్యోగుల కుటుంబీకుల పేర్లు వచ్చాయి. కానీ అర్హులైన నిరుపేదల పేర్లు రాలేదు. దీంతో నిరుపేదలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కొంత ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. వెంటనే పోలీసులు అప్రమత్తమై సర్దిచెప్పడంతో వాతావరణం సద్దుమణిగింది. అదే సమయంలో ఖమ్మం ఏఎంసీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లేచి వారించడంతో గ్రామస్తులు శాంతించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ.. పథకాల జాబితాలో పేర్లు రాని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీంతో కోపోద్రిక్తులైన ప్రజలు.. ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలంటూ ప్రశ్నించారు. వేపకుంట్ల, బూడిదంపాడు గ్రామసభల్లోనూ అధికారులను గ్రామస్తులు నిలదీశారు.

ఆత్మహత్యాయత్నానికి యత్నించిన మహిళను కాపాడిన పోలీసులు

వైరాటౌన్, జనవరి 23: వైరా రిజర్వాయర్‌లో మహిళ ఆత్మహత్యకు పాల్పడబోతుండగా వైరా పోలీసులు గురువారం కాపాడారు. మండలంలోని గుబ్బగుర్తి గ్రామానికి చెందిన షేక్ అనీఫా భర్తతో గత కొంతకాలంగా కుటుంబ కలహాల నేపథ్యంలో తన అక్క వద్ద కొణిజర్ల మండలం గుబ్బగుర్తిలో నివసిస్తుంది. భార్యభర్తల మధ్య మరోసారి వివాదం చోటు చేసుకోవడంతో తన ఇద్దరి పిల్లలతో సహా చెరువులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నిస్తుండగా వైరా పోలీసులు కాపాడారు. అనంతరం ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

ఎర్రుపాలెం, జనవరి 23: కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకం వచ్చిన రైతులు, గతంలో పట్టా పాస్‌పుస్తకం ఉండి రైతుభరోసా, రైతుబంధు పథకాలకు దరఖాస్తు చేసుకోని రైతులు ఈ నెల 26వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బీ.సాయిశివ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంట్ సేవింగ్ ఖాతా, ఈ–కేవైసీ జిరాక్స్ దరఖాస్తు ఫారంలో నింపి వ్యవసాయశాఖ కార్యాలయంలో లేదా మీమీ గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలని కోరారు. రైతుభరోసా పథకం కింద అకౌంట్‌నెంబర్ మార్పులు లేదా వేరే కారణాలతో అకౌంట్ నెంబర్లు మార్చాలకునే రైతులు దరఖాస్తు నింపి అందించాలని పేర్కొన్నారు.

ఆర్థికసాయం

కూసుమంచి, జనవరి 23: మండలంలోని మల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలలో 2005లో టెన్త్ చదువుకున్న కాకర్ల వీరస్వామి మృతిచెందారు. విషయం తెలుసుకున్న మృతుడి మిత్రులు పిల్లల చదువులకుగాను గురువారం రూ.80 వేలు ఉపాధ్యాయుడు తాళ్లూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో రవి, కార్తిక్, వీరన్న, వీరబాబు, రాజశేఖర్, కోటి, అనీల్, రవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

మధిర, జనవరి 23: రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మధిర శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో రోడ్డు భద్రతపై వైరా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఏ.వరప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై సరైన అవగాహన లేకపోవడంతో అనేక మంది యువకులు వారి అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్లు వాహనాలు నడపడం నేరమన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రవిచంద్ర, స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ బీ.అంజన్‌బాబు, డైరెక్టర్ సీహెచ్.చందు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాలల్లో రాగిజావ పంపిణీ

సత్తుపల్లిటౌన్, జనవరి 23: పట్టణంలోని ఎస్‌బీఎస్ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీని ప్రిన్సిపాల్ ఎన్.వెంకటేశ్వరరావు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోనకల్లులో..

బోనకల్లు, జనవరి 23: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బోనకల్లు టీజీ ఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ఆర్జేసీ ప్రిన్సిపాల్ పద్మావతి గురువారం రాగిజావ పంపిణీని ప్రారంభించారు. విద్యార్థుల్లో చాలా మంది రక్తహీనతతో బాధపడుతున్నారనే విషయాన్ని గ్రహించిన కలెక్టర్ రాగిజావ పంపిణీ చేయటానికి అవసరమైన పదార్థాలను సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు అందించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

బోనకల్లు, జనవరి 23: విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని బత్తినేని చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బత్తినేని నాగప్రసాద్ తెలిపారు. మండలంలోని నారాయణపురం, చిన్నబీరవల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో దామాల పుల్లయ్యతో కలిసి గురువారం ఆయన విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని, చదువు ఎవరు సొత్తు కాదన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లి, జనవరి 23: సత్తుపల్లి ఐపీడీఎస్ 33/11 కే.వీ. సబ్‌స్టేషన్ పరిధిలో కాకర్లపల్లి రోడ్డు ఫీడర్‌లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నందుకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏఈ శరత్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకర్లపల్లి రోడ్డు, మసీదు రోడ్డు, సురేశ్ సైకిల్‌షాపు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

రేపు 'సాయిస్ఫూర్తి'లో మాక్ ఎంసెట్

సత్తుపల్లిటౌన్, జనవరి 23: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ క్యాంపస్‌లో శని వారం ఉదయం 9:30 గంటలకు మాక్ ఎంసెట్–2025 పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష విధానం గణితం–80 బిట్స్, రసాయన శాస్త్రం 40, భ